# పెన్షన్ కంట్రిబ్యూషన్ ను బేసిక్ పే పై చెల్లించే విషయం లో

# డిఓటి ని క్లారిఫికేషన్ అడిగిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్(ఫైనాన్స్ మినిస్ట్రీ )

***పే స్కేల్ మ్యాగ్జిమమ్ పై కాకుండా బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ ను లెక్కించాలని మనము చేస్తున్న డిమాండ్ పరిష్కారం దిశలో వున్న ది.***

ఒక ప్రభుత్వ డిపార్ట్మెంటు నుండి మరో డిపార్ట్మెంటు కు లేదా సంస్థకు ఫారిన్ సర్వీసులో వెళ్ళిన ఉద్యోగికి అతనినని /ఆమెని తీసుకున్న డిపార్ట్మెంటు/సంస్థ ఆ ఉద్యోగి మాతృ డిపార్ట్మెంటుకు పెన్షన్ కంట్రిబ్యూషన్ ను ప్రతి నెలా చెల్లించాలి. గతం లో ఈ పెన్షన్ కంట్రిబ్యూషన్ ను ఉద్యోగి ఏ పే స్కేలులో వుంటే ఆ పే స్కేలు మ్యాగ్జిమం పై లెక్కించి ఆ ప్రకారం చెల్లించాలి అనే రూల్ వుండేది. కానీ 6వ పే కమిషన్ అమలులోకి వచ్చిన తరువాత ఈ పెన్షన్ కంట్రిబ్యూషన్ ను పే స్కేలు మ్యాగ్జిమమ్ పై కాకుండా ఉద్యోగి బేసిక్ పే పై లెక్కించి చెల్లించాలని డిపార్ట్మెంట్ ఆఫ్ పెర్సనల్ ఆర్డర్ ఇచ్చింది. ఇది 1.1.2006 నుండి అమలులోకి వచ్చింది. ఇదే రూల్ ను బిఎస్ఎన్ఎల్ కు కూడా వర్తింపజేయాలని, పే రివిజన్ జరిగిన 1.1.2007 నుండి అమలు చేయాలని మనము డిమాండ్ చేస్తున్నాము. ఇందుకు ప్రభుత్వము ఒప్పుకుంటే 1.1.2007 డి ఓ టి కి అదనముగా చెల్లించిన పెన్షన్ కంట్రిబ్యూషన్ రు.2200 కోట్లను బి ఎస్ ఎన్ ఎల్ కు వాపసు ఇవ్వాల్సి వుంటుంది. ఈ మొత్తాన్ని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల పే రివిజన్ కు ఉపయోగించవచ్చు. 3.12.2018 న ఏయూఏబి తో జరిగిన చర్చలలో మంత్రి గారు పెన్షన్ కంట్రిబ్యూషన్ ను బేసిక్ పే పై లెక్కించేంచాలానే డిమాండ్ సరైనదేనని , సాధ్యమయినంత త్వరలో ఫైనాన్స్ మినిస్ట్రీ ఆమోదానికి ప్రయత్నిస్తామని అన్నారు.

ఇటీవలే డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ (ఫైనాన్స్ మినిస్ట్రీ) ఈ విషయం లో డిఓటి ని పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లించే విధానం, ఏ తేదీ నుండి అమలు చేయాలి తదితర వివరణలు అడిగినట్లు తెలుస్తున్నది. దీనిపై ఏయూఏబి తరఫున కన్వీనర్ కా.పి.అభిమన్యు, ఛైర్మన్ కా.చందేశ్వర్ సింగ్ లు డిఓటి కి 26.12.2018న లెటరు రాశారు. పే రివిజన్ జరిగిన 1.1.2007 నుండి బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లించే విధానాన్ని అమలు చేయాలని, అప్పటి నుండి అదనముగా చెల్లించిన రు.2200 కోట్లను బిఎస్ఎన్ఎల్ కు వాపసు ఇవ్వాలని కోరుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ అడిగిన వివరణలకు వెంటనే జవాబు ఇవ్వాలని ఈ లెటరు లో డిమాండ్ చేశారు.

డిఓటి నుండి ఈ వివరణలు వెళ్ళి వాటిని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండీచర్ ఆమోదిస్తే ఈ విధముగా వచ్చే రు.2200 కోట్లను పే రివిజన్ కు లభింఛ్చే వనరుగా బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు డి ఓ టి కి లెక్క చెప్పవచ్చు. ఇది వేతన సవరణ దిశలో ఒక ముందడుగు అవుతుంది. ఇదే విధముగా 4 జి స్పెక్ట్రమ్ ను కూడా ప్రభుత్వము బి ఎస్ ఎన్

ఎల్ కు కేటాయించేందుకు అంగీకరిస్తే 4జి సర్వీసుల వలన పెరిగే ఆదాయాన్ని కూడా వేతన సవరణకు కావాల్సిన వరులలో చూపించవచ్చు. ఈ విషయాన్ని కూడా 29.12.2018 లోగా జరగాల్సిన ఏయూఎబి యూనియన్ల/అసోసియేషన్ల జిల్లా జాయింట్ జనరల్ బాడీ సమావేశం లో వివరించండి.

......పి.అశోకబాబు సి ఎస్